అతిపెద్ద ప్రోటోజోవా- పెలోమిక్సా ప్లూస్ట్రిక్స్ (1.4cm)
అతి చిన్న ప్రోటోజోవా- మైకోప్లాస్మా (0.000004 inch)
ఎక్కువ కాలం జీవించే ప్రోటోజోవా-యూగ్లినా గ్రాసిలిస్ (20 ఏండ్లు)
వేగంగా ప్రత్యుత్పత్తి జరిపే ప్రోటోజోవా- గ్లకోమా (24 గంటల్లో 6 తరాలు)

nipuna
Every Wednesday Free Supplement
05
12 జూన్ 2019
పేజీలు 8


# మంచి నీటిలో జీవించే స్పంజిక ఏది?

- జంతువులను వెన్నెముక ఆధారంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

1.అ కశేరుకాలు( Invertebrates/ Non- chordata)
2.సక శేరుకాలు( Vertebrates/ chordata)

**జంతురాజ్యం (Animal kingdom)**

**అకశేరుకాలు** (Invertebrates)
- ప్రోటోజొవా
- పొరిఫెరా
- సిలెంటరేటా
- ప్లాటీ హెల్మింథిస్
- ఆస్కహెల్మింథిస్
- అనెలిడా
- ఆర్థోపొడా
- మొలస్కా
- ఇఖైనోడర్మేటా
- హెమీకార్డేటా

**సకశేరుకాలు** (Vertebrates)
- చేపలు(pisces)
- ఉభయచరాలు (Amphibians)
- సరీసృపాలు (Reptiles)
- పక్షులు (Aves)
- క్షీరదాలు (Mammals)

## అకశేరుకాలు/నాన్ కార్డేటా

- వెన్నెముక లేదా పృష్టవంశం లేని జంతువులను అకశేరుకాలు అంటారు.
- ఈ అకశేరుకాలను/నాన్‌కార్డేటాలను స్థూలంగా కింది వర్గాలు (phyums) గావిభ జించవచ్చు.

1. **ప్రోటోజొవా** ( Protozoa)
- వీటిని గురించిన అధ్యయనాన్ని ప్రోటోజువాలజీ అంటారు.
- 'proto' అంటే 'మొదటి' అని, 'Zoa' అంటే 'జంతువులు' అని అర్థం.
- ఇవిజ ంతురాజ్యంలో మొట్టమొదటి జీవులు
- ఇవి అతి సరళమైన, అతి ప్రాచీనమైన మొట్టమొదటి జంతువులు.
- ఇవి ఏకకణ జీవులు. వీటిలోని ఒకటే కణం శ్వాస, విసర్జన, జీర్ణ, ప్రత్యుత్పత్తి మొదలైన విధులను నిర్వర్తిస్తుంది.
- వీటిలో ఒకటే కణం అన్ని విధులను నిర్వర్తించటం వలన వీటిని ఏకకణ జీవులు అంటారు.
- ప్రోటోజొవాలో సుమారుగా 50 వేల జాతుల జీవులు ఉంటాయి.

**ఉదా:** అమీబా, యూగ్లినా, పారామీషియం, ప్లాస్మోడియం, నాక్టిల్యుకా, సిరాన్షియం, బాలంటీడియం కోలై, ఎంటమీబా హిస్టొలిటికా, జియార్డియా, ఇంటెస్టైనాలిస్, లిష్మానియా బ్రాసిలయెన్సిస్/డొనోవాని/ట్రోఫికా, ప్లాస్మోడియం వైవాక్స్/ఫాల్సిఫెరమ్/మలేరియే/ఓవెల్, ట్రైకోమోనాస్, ట్రిఫనోసోమా, టాక్సోప్లాస్మా.

### అమీబా

- ఇది నిర్దిష్టమైనఆ కారంలే నిఏక కణజీవి
- ఇది ఎల్లప్పుడూ తన ఆకారాన్ని మార్చుకోవడం వల్ల దీన్ని ప్రోటియస్ఎని మల్‌క్యూల్( గ్రీకుదేవత) అంటారు.
- దీనిచ లనాంగాలు మిద్యాపాదాలు (pseudopodia)

### యూగ్లినా

- ఇది జంతు, వృక్ష లక్షణాలను కలిగి ఉండే ఏకకణజీవి. కావునా దీన్ని వృక్షాలకు, జంతువులకు మధ్య సంధాన సేతువు (connecting link) అంటారు.
- దీనిచ లనాంగాలు కశాభాలు (flagella).

### పారమీషియం

- ఇది కాలిచెప్పు ఆకారంలో ఉంటుంది. ఈ కారణంగా దీనిని స్లిప్పర్ ఎనిమల్ క్యూల్ అంటారు.
- దీనిచ లనాంగాలు శైలికలు (cilia)

### ప్లాస్మోడియం

- ఇదిమ లేరియా వ్యాధినిక లుగజేస్తుంది.
- ప్లాస్మోడియం అనే ప్రజాతిలో 4 రకాల జాతులు ఉండి 4 రకాలమ లేరియానుక లుగజేస్తాయి.



- ప్లాస్మోడియం వైవాక్స్- బినైన్ టెర్షియన్ మలేరియా
- ప్లాస్మోడియం ఫాల్సిఫెరం-మాలిగ్నెంట్ టెర్షియన్ మలేరియా
- ప్లాస్మోడియం ఓవెల్- మైల్డ్ టెర్షియన్ మలేరియా
- ప్లాస్మోడియం మలేరియా- క్వార్టన్ మలేరియా
- పై నాలుగింటిలో ప్లాస్మోడియం వైవాక్స్ సాధారణమైన, అధికంగా విస్తరించిన మలేరియా పరాన్నజీవి.

### నాక్టిల్యుకా, సిరాన్షియం

- ఇవి రెండు కూడా జీవసందీప్తిని (Bioluminiscence) ప్రదర్శిస్తాయి.
- కొన్ని ప్రోటోజొవా పరాన్న జీవుల వలన మానవుడికి వివిధ రకాల వ్యాధులు కలుగుతాయి.

## 2. పొరిఫెరా (Porifera)

- వీటిని గురించిన అధ్యయనాన్ని 'పొరా జువాలజీ' అంటారు.
- pore అంటే 'రంధ్రం' అని fera అంటే 'కలిగి ఉండటం' అని అర్థం.
- వీటిని సాధారణంగా స్పంజికలు (sponges) అని పిలుస్తారు.
- ఇది అతి చిన్న వర్గం. ఇవి మొదటి బహుకణ జీవులు.
- వీటి ప్రధాన లక్షణం దేహంపై రంధ్రాలు కలిగి ఉండటం. ఈ రంధ్రాలనే 'ఆస్టియా' అంటారు.
- ఇవి తమ దేహంలో కుల్యావ్యవస్థ (canal system)ను కలిగి ఉంటాయి. ఈ కుల్యావ్యవస్థ ఆహార సేకరణ, శ్వాస, విసర్జన క్రియల్లో తోడ్పడుతుంది.
- ఇవి సాధారణంగా సముద్రజీవులు. కాని స్పాంజిల్లా అనే జీవి మాత్రం మంచినీటిలో జీవిస్తుంది.
- ఇవి స్థానబద్ధ జీవులు అంటే ఏదైనా ఒక ఆధార తలాన్ని అంటిపెట్టుకుని జీవిస్తాయి.
- వీటి శరీర కుడ్యం ద్విస్తరితం (దేహం వెలుపల బహిస్త్వచం/పినాకోడర్మ్ ఉంటుంది)
- వీటిలో నిల్వ ఆహారం థీసోసైట్‌లు అనే కణాల్లో నిల్వ ఉంటుంది.
- ఇవి ఉభయలైంగిక జీవులు (hermaphrodites). అంటే ఒకే జీవి అండాలను, శుక్రకణాలను ఉత్పత్తి చేస్తుంది.
- వీటిలో కంటకాలు (spicules), స్పాంజిన్ తంతువులు (spongin fibers) అనే అస్థిపంజర నిర్మాణాలు ఉండి దేహానికి ఆధారాన్ని ఇస్తాయి. వీటిలోని కంటకాలు, స్పాంజిన్ తంతువులు $CaCo_3$, Si తో ఏర్పడుతాయి.

### ఉదాహరణ

- సైకాన్ (స్కైఫా)
- స్పాంజిల్లా (మంచినీటి స్పంజిక)
- యూస్పాంజియా (స్నాన స్పంజిక/bath sponge)
- యూప్లెక్టెల్లా (వీనస్‌పూల సజ్జ/venus flower basket) దీనిని జపాన్‌లో పెళ్లి జంటలకు కానుకగా ఇస్తారు.
- ఛలైనా (మృతునివేలు/dead man finger)
- క్లయోన (boring sponge) ఇది ముత్యపు చిప్పలకు రంధ్రాలు చేస్తుంది.
- హయలోనీమా (గాజుతాడు స్పంజిక)
- డిస్కోడెర్మియా డిసోల్యూటా- దీని నుంచి 'డిస్కో డెర్మోలైడ్' అనే పదార్థం లభిస్తుంది. దీనిని క్యాన్సర్ చికిత్సలో వాడుతారు.

| ప్రోటోజొవాజీ వి | అతిథేయి | వ్యాధి | వ్యాప్తిచెందే విధానం |
|---|---|---|---|
| 1. బాలాంటీడియం | మానవుడు, పంది | బాలాండియాసిస్ (విరేచనాలు) | నీరు |
| 2. ఎంటమీబాహిస్టొలిటికా | మానవుడు (విరేచనాలు) | అమీబియాసిస్ | నీరు |
| 3. జియార్డియాత ఇంటెస్టైనాలిస్ | మానవుడు | లాంబ్లియాసిస్ (జియార్డియాసిస్) | నీరు |
| 4. హర్ట్మనెల్లా | మానవుడు | అమీబిక్ మెనింజియో-ఎన్‌సెఫలైటిస్ | శ్లేష్మం |
| 5. లీష్మానియా బ్రాసిలియెన్సిస్ | మానవుడు,కుక్క | mucocutaneous-leishmaniasis (ఎస్పుండియా) | సాండ్ ఫ్లై ఈగ |
| 6. లీష్మానియా డోనోవాని | మానవుడు | లిష్మాన్‌యాసిస్ (కాలా అజార్) | సాండ్ ఫ్లై ఈగ |
| 7. లీష్మానియా ట్రోపికా | మానవుడు, కుక్క | ఓరింయటల్ సోర్ | సాండ్ ఫ్లై ఈగ |
| 8. ట్రైకోమోనాస్ వెజైనాలిస్ | మానవుడు (స్త్రీ) | ట్రైకోమోనియాసిస్ (వెజైనైటిస్) | లైంగిక కలయిక |
| 9. ట్రిఫనోసోమా క్రూజి | మానవుడు | చాగాస్ వ్యాధి (కిస్సింగ్ బగ్) | ట్రైటోమిన్ అనే కీటకం |
| 10. ట్రిఫనోసోమా గాంబియెన్స్ | మానవుడు | అతినిద్రా వ్యాధి (గాంబియన్స్ జ్వరం) | సీసీ ఈగ |
| 11. ట్రిఫనోసామా రొడేసియన్స్ | మానవుడు | అతినిద్రా వ్యాధి (రొడేసియన్స్) | సీసీ ఈగ |
| 12. ట్రాక్సోప్లాస్మా గోండి | మానవుడు | టాక్సోప్లాస్మాసిస్ | నీరు |
| 13. ప్లాస్మోడియం వైవాక్స్ | మానవుడు | బినైన్ టెర్షియన్ మలేరియా | ఆడ అనాఫలిస్ దోమ |
| 14. ప్లాస్మోడియం ఓవెల్ | మానవుడు | క్వార్టర్న్ మలేరియా | ఆడ అనాఫలిస్ దోమ |
| 15. ప్లాస్మోడియం మలేరియా | మానవుడు | క్వార్టర్న్ మలేరియా | ఆడ అనాఫలిస్ దోమ |
| 16. ప్లాస్మోడియం ఫాల్సిఫెరం | మానవుడు | మాలిగ్నెంట్ టెర్షియన్, మలేరియా | ఆడఅనాఫలిస్ దోమ |

## 3.సీ లెంటిరేటా/నిడేరియా (Coelenterata/Cnidara)

- వీటిని అధ్యయనాన్ని 'నిడేరియాలజి' అంటారు.
- నిడేరియన్‌లు (గతంలో సీలెంటిరేటాగా పిలువబడేవి) జలచరాలు. ఇవి ఎక్కువగా సముద్ర జీవులు.
- వీటి శరీరం మధ్యలో ఖాళీ కుహరం ఉంటుంది. దీనిని జఠర ప్రసరణ కుహరం/ సీలెంటిరాన్ అంటారు. అందువల్లనే గతంలో ఈ వర్గాన్ని సీలెంటిరేటా అని పిలిచేవారు.
- ఈ జీవుల శరీరంలో కుట్టుకణాలైన దంశకణాలు (Chidoblasts/cnidocytes) ఉంటాయి. ఈ కణాలు ఉండటం వల్ల ఈ వర్గానికి ఇటీవల కాలంలో డేరియా అనే పేరు వచ్చింది.
- దంశకణాలు అంటిపెట్టుకోవడానికి, ఆత్మరక్షణకు, బోజ్య జీవిని పట్టుకోవడానికి ఉపయోగపడతాయి.
- ఇవి మొట్టమొదటి కణజాలస్థాయి ఏర్పడిన ద్విస్తరిత బహుకణజీవులు.
- ఈ జీవులలో నాడీవ్యవస్థకు సంబంధించిన నిర్మాణాలు మొట్టమొదటగా ఏర్పడినాయి.
- ఈ జీవులలో రెండు రకాల జీవకాలు ఉంటాయి. అవి పాలిప్, మెడ్యూసా
- పాలిప్ స్థానబద్ధజీవి స్థూపాకారాన్ని కలిగి ఉంటుంది.
- **ఉదా:** హైడ్రా, ఎడామ్సియా
- మెడ్యూసా గొడుగు ఆకారంలో ఉండి, స్వేచ్ఛగా ఈదే జీవకం
- **ఉదా:** అరీలియా




మోదాల మల్లేష్
విషయ నిపుణులు
పాలెం, నకిరేకల్, నల్లగొండ.
9989535675